ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

బంగారు కుటుంబాల దత్తత వేగవంతం

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఒ లను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ మండల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, ఎంపిడిఒలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో పి4 కింద పెండింగులో ఉన్న బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎమ్మిగనూరు, ఓర్వకల్లు, హాలహర్వి మండలాలు తప్ప మిగిలిన మండలాలు అన్నీ వెనుకబడ్డాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదోని 1 శాతం చేశారని, కోసిగి, మంత్రాలయం, సి.బెలగల్, దేవనకొండ లాంటి మండలాలు సర్వేలో పురోగతి సాధించలేదన్నారు. వెనుకబడిన మండలాల అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలు పూర్తి

జిల్లాకు నిర్దేశించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డిఆర్ఒ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, ఎపిఎంఐపి పథక సంచాలకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవుల రాజ్యస్థాపనే...

షడ్రక్‌కు నిజమైన నివాళి

- 5వ వర్ధంతి సభలో ఎంఏ.గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కెకె భవన్‌లో షడ్రక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గఫూర్, రాధాకృష్ణ నాయకులు

కష్టజీవుల రాజ్య స్థాపనకు కృషి చేయడమే టి. షడ్రక్‌కు నిజమైన నివాళి అని కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎం.ఎ. గఫూర్ అన్నారు. సోమవారం కర్నూలు కార్మిక కార్మిక కర్షక భవన్‌లో సిపిఎం నేత టి.షడ్రక్ ఐదవ వర్ధంతి సభ సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథి ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ షడ్రక్ కార్మికుడిగా జీవితాన్ని ప్రారంభించి అంచలంచెలుగా కార్మికనేతగా , సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఎదిగారన్నారు. ఆయన చివరి వరకు కార్మిక వర్గ ప్రయోజనం కోసం, సమసమాజం నిర్మాణం కోసం పరితపించిన వ్య క్తి అన్నారు. ఆయన వదిలి వెళ్ళిన ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. అందుకోసం పాలక వర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తు ప్రజలలో చైతన్యం తీసుకురావలసిన అవసరం ఉందన్నారు. మత, కుల ,ప్రాంతీయ తత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పిఎస్.రాధాకృష్ణ, ఎండి.అంజిబాబు మాట్లాడుతూ షడ్రక్ ఏ కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పోరాడినారో ఆ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను నాలుగు కోడ్లుగా మార్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చి అధాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులు యధేచ్ఛగా దోచుకుని లక్షలు కోట్ల సంపాదించుకోవడానికి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. వాటికి వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు రాకుండా ఉండడానికి మతోన్మాదాన్ని, కుల తత్వాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు. కార్మిక వర్గాన్ని సంఘటితం చేయడానికి మనమంతా కృషి చేయాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు మాట్లాడారు. ఈ సభలో పిఎన్ఎం కళాకారులు రాజు, లోకేష్, బతకన్న, సరిత , లక్ష్మిలు జోహార్లు అర్పిస్తూ పాటలు పాడారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గురుశేఖర్, నగేష్, పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు సాయిబాబా, సుధాకరప్ప, నరసింహులు, ప్రభాకర్, అబ్దుల్లా, రాఘవేంద్ర, మహిళా సంఘం నాయకురాళ్ళు సుజాత పాల్గొన్నారు. కర్నూలు ఓల్డ్‌సిటీ, న్యూసిటీ, నంద్యాల, కర్నూలు జిల్లాలో షడ్రక్ వర్ధంతి సభలు నిర్వహించారు.

షడ్రక్ ఆశయ సాధనకు కృషి : సిపిఎం నేత టి.షడ్రక్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లగలిగినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల అన్నారు. కర్నూలు ఓల్డ్ సిటీ సిపిఎం ఆఫీసులో టి.షడ్రక్ 5వ వర్ధంతి సభ ఎం.విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా షడ్రక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. పి.నిర్మల, సిపిఎం నగరకార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ టి. షడ్రక్ కర్నూలు జిల్లా, చాగలమర్రి మండలం, పెద్ద బోధనం గ్రామంలోన అబిసోలోమోన్, భాగ్యమ్మలకు 1958 సంవత్సరంలో జన్మించారన్నారు. అతని ఉన్నత చదువుల కోసం కర్నూలు నగరానికి వచ్చి ఐటిఐ పూర్తి చేసి పేపర్ మిల్లు కార్మికునిగా పనిలో కేక్కారని తెలిపారు. విద్యార్థి దశలోనే అభ్యుదయ భావాలతో ఎస్ఎఫ్ఐ లో పనిచేశారని పేపర్ మిల్లులో కార్మికులను కూడగట్టి సిఐటియు యూనియన్ ఏర్పాటు చేశారన్నారు. కర్నూలు నగరంలో కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి కార్మికులకు అండగా నిలిచారన్నారు. పార్టీ నగర కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ సభ్యునిగా, పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మెంబర్‌గా అంచలంచలుగా ఎదిగారని ఆయన సేవలను కొనియాడారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి.షరీఫ్, కె.రామకృష్ణ, అబ్దుల్ దేశాయ్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో : కార్మిక నేత ప్రజా నాయకుడు అలుపెరుగని పోరాట యోధుడు టి. షడ్రక్ అని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. సోమవారం సిపిఎం నేత టి.షడ్రక్ 5వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో లారీ హమాలి యూనియన్ కార్యదర్శి ఎం.బీసన్న అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించారు. వర్ధంతి సభకు హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ మార్కెట్ యార్డు యూనియన్ లగౌరవాధ్యక్షుడు టి.రాముడు. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం.భాస్కర్ టి. షడ్రక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ నగర ఉపాధ్యక్షుడు ఎస్.రోశయ్య. కమిటీ సభ్యులు రామక్రిష్ణ, మధు, కోదండరాముడు, యోహాన్, ఎల్లప్ప హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

కోడుమూరు: సిపిఎం సీనియర్ నాయకులు టి. షడ్రక్ 5వ వర్ధంతి సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. సీనియర్ నాయకులు కరీంబాష, టి.వీరన్న షడ్రక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. మండల కార్యదర్శి కె.రాజు, పార్టీ మండల నాయకులు గఫూర్మియా సిఐటియు మండల కార్యదర్శి జిపి వీరన్న మాట్లాడారు. ఆయన సేవలను కొనియాడారు.

షడ్రక్ సర్కిల్‌లో నివాళులర్పిస్తున్న పిపిఎస్ఎస్ నాయకులు, వాకర్స్ ఫ్రెండ్స్

షడ్రక్ సర్కిల్‌లో నివాళులర్పిస్తున్న పిపిఎస్ఎస్ నాయకులు, వాకర్స్ ఫ్రెండ్స్

షాపు యజమానిపై కేసు నమోదు

- రైతు సంఘం వినతికి స్పందించిన కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నన్నూరు గ్రామంలోని కౌలు రైతు లక్ష్మమ్మకు నకిలీ పురుగుల మందు అమ్మిన షాపు యజమాని గోపాల్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మిని ఆదేశించారు. సోమవారం ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి నకిలీ పురుగుల మందు వ్యవహారంపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జి రామకృష్ణ మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసి వర్షాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కొంతమంది ఫర్టిలైజర్ సీడ్ డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు , పురుగుల మందులను కట్టబెడుతున్నారన్నారు. అలాంటి వారిపై వెంటనే విచారణ చేసి క్రిమినల్ కేసులను నమోదు చేసి షాపు లైసెన్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితురాలు లక్ష్మమ్మకు కూడా న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో రైతు సంఘం నాయకులు బషీర్, రైతు లక్ష్మమ్మ కుమారులు ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

'విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు డిమాండ్ చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నాగరాజు, సిఐటియు నాయకులు మహ్మద్ రఫీతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎండి.అంజిబాబు మాట్లాడుతూ 20 ఏళ్లకు పైగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కాంట్రా క్టు కార్మికుడిని రెగ్యులర్ చేయాలన్నారు. 2022 పిఆర్‌సి ఎరియర్స్‌తో సహా బకాయిలను చెల్లించాలన్నారు. కనీస వేతనం రూ.46 వేల బేసిగ్గా నిర్ణయించాలని కోరారు. నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు వాచ్‌మెన్‌గా పనిచేస్తూ షిఫ్ట్ ఆపరేటర్లుగా ప్రమోట్ అయిన వారికి పాత ఆపరేటర్స్‌తో సమానంగా రూ.27,900 వేతనాలు చెల్లించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అన్ స్కిల్ కార్మికులకు ఐటిఐ విద్యార్హత కలిగిన వారిని స్కిల్ గా ప్రమోట్ చేసి పాత ఆపరేటర్స్‌తో సమానం గా వేతనాలు చెల్లించాలన్నా రు. బిల్ కలెక్షన్ ఏజెంట్లకు ఎస్‌పిఎం కార్మికులకు విద్యుత్ స్టోర్ హమాలీలకు పీస్ రేటు విధానం రద్దుచేసి కనీస వేతనం చెల్లించాలని కోరారు. మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న అంజిబాబు, నాయకులు

పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి

- కలెక్టరేట్ ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలో అమీర్ హైదర్ ఖాన్ నగర్ జోహరాపురం బుధవార్ పేట ప్రాంతాలలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పి. నిర్మల డిమాండ్ చేశారు. .సోమవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది పేదలు ధర్నా నిర్వహించారు. నగర కార్యదర్శి కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామకృష్ణ అధ్యక్షతన చేసిన ధర్నానుద్దేశించి పి.నిర్మల, నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లాడారు. అమీర్ హైదర్‌ఖాన్‌నగర్, జోహరాపురం, బుధవార్‌పేటలో 20 సంవత్సరాల నుండి పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వారికి ఇప్పటివరకు పట్టాలు ఇవ్వడం లేదని తెలిపారు. బీడీ కార్మికులకు ఉమ్మడి రాష్ట్రంలో కెసిఆర్ కేంద్ర లేబర్ మంత్రిగా ఉన్నప్పుడు స్థలాలు ఇచ్చారని వారికి ఇల్లు నిర్మించుకోవడం కోసం పక్కా గృహాలు మంజూరు చేస్తామని వారి పట్టాలు హౌసింగ్ బోర్డ్ వారి దగ్గరనే ఉంచుకున్నారని, ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేయలేదని అలాంటప్పుడు పట్టాలు వారి దగ్గర ఎలా ఉంచుకుంటారని ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలోనే కూటమి ప్రభుత్వం జిఒ నెంబర్ 30 ను విడుదల చేసిందని, ఆ జిఒ ప్రకారం కర్నూలు నగరంలో ప్రభుత్వ పోరంబోకు భూములలో నివాసం ఏర్పరచుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలని లేనిచో ఆ జీవో ఇచ్చి కూడా నిరర్థకమన్నారు. బిల్డర్స్ లేదా రాజకీయ పెద్దలు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటే ప్రభుత్వ అధికారులు వారి ఇళ్లకు వెళ్లి వారికి పట్టా ఇచ్చి కట్టబెట్టే పని చేస్తున్నారన్నారు. పేదవాడు ఒక సెంట్ స్థలం ఆక్రమించుకొని నివాసం ఏర్పరచుకొని పట్టా ఇవ్వమని ప్రభుత్వ పెద్దల దగ్గర కు, అధికారుల దగ్గరకు వెళ్లి 20 ఏళ్లుగా మొరపెట్టుకున్న పట్టాలు ఇవ్వడంలేదని విమర్శించారు. పేద ప్రజలకు మేలు చేయని జీవోలు ఎన్ని విడుదల చేసినా ప్రయోజనం ఏమిటి అని తక్షణమే కలెక్టర్ కలుగజేసుకొని కర్నూలు నగరంలోని పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు విజయ్, షరీఫ్, అబ్దుల్ దేశాయ్ మాట్లాడారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు మహమూద్, మహబూబ్ బాషా, పద్మావతి, అమీనా, వేణమ్మ, రాధ ,లక్ష్మీదేవి, షానాజ్, ఇస్మాయిల్, సుధాకర్ మద్దిలేటి సామేలు నాగరాజు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

మాట్లాడుతున్న పరిశ్రమలు శాఖ మంత్రి టిజి. భరత్

మహిళల సర్వతోముఖాభివృద్ధికి చర్యలు

పరిశ్రమలు శాఖ మంత్రి టిజి. భరత్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మహిళల సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి టిజీ భరత్ భరత్ అన్నారు. కెవిఆర్ కళాశాల ప్రాంగణంలో మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాన్ని సోమవారం మంత్రి టిజి. భరత్ సందర్శించారు. మంత్రి టిజి.భరత్ మాట్లాడుతూ ఇందులో భాగంగానే తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఇడి జాకీర్ హుస్సేన్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సతీష్‌రెడ్డి, కార్పొరేటర్ పరమేష్, ప్రభావతి, రజని మహిళలు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ర్యాంపు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయానికి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం ర్యాంపును ఏర్పాటు చేయాలని విభిన్న ప్రతిభావంతులు కోరుతున్నారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు ర్యాంపు లేకపోవడంతో తమతో పాటు ఇంకో వ్యక్తి తమని మోసుకొని రావాల్సి వస్తుందని వాపోయారు. వెంటనే రాంప్‌ని ఏర్పాటు చేసి భిన్న ప్రతిభావంతుల కు సౌకర్యం కల్పించాలని కోరారు.

ఎస్‌సి విద్యార్థులకు స్థానికత కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

శ్రేష్ట పథకం ద్వారా ఇతర రాష్ట్రాల్లో చదివిన ఎస్‌సి విద్యార్థులకు స్థానికత అవకాశం కల్పించాలని ఎస్‌సి సెల్ కాంగ్రెస్ మాజీ చైర్మన్ లాజరస్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి వినతిపత్రం అందజేశారు. శ్రేష్ట పథకం ద్వారా చదివిన విద్యార్థులకు స్థానికత అవకాశం లేకపోవడంతో ఉన్నత కోర్సులు చదివేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. అలాంటి విద్యార్థులందరికీ స్థానికులుగానే గుర్తించాలని ఆయన కోరారు.

ఈశ్వర్ రెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

-వర్ధంతి సభలో వక్తలు

-కమ్యూనిస్టుల వెంట మేముంటాం గిరిజన గ్రామస్తులు...

ఈశ్వర్‌రెడ్డి వర్ధంతి సభలో మాట్లాడుతున్న డి.గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-పత్తికొండ : పత్తికొండ మాజీ శాసనసభ్యులు ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి సాగు, తాగు నీటి, భూ పంపిణీ ఆశయాల కోసం పనిచేద్దామని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్‌దేశాయ్ పిలుపునిచ్చారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి ప్రాంగణంలో సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.ఆనంద్ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వీరశేఖర్, రంగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, వైసిపి మండల కార్యదర్శి కారం నాగరాజు , పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు, ఎస్‌టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సోమ్లా నాయక్ ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డిచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు చేసిన సేవలు మరవలేనివని కొనియాడారు. ఉభయ కమ్యూనిస్టుల పార్టీలో తొలి పత్తికొండ ఎమ్మెల్యే యర్రగుడి ఈశ్వర్‌రెడ్డి అని గుర్తు చేశారు. ప్రభుత్వాలు, పాలకుల నిర్లక్ష్యంతోనే పత్తికొండ ప్రాంతం కరువు తలపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లెదుట హంద్రీనీవా నీరు ప్రవహిస్తున్నా వినియోగించు కోలేని దౌర్భాగ్యంలో పాలకులు పరి పాలిస్తు న్నారని మండిపడ్డారు. ఈశ్వర్ రెడ్డి పేద ప్రజలకు కరువువిముక్తి కలగాలంటే భూ పంపిణీ , సాగు ,తాగు నీరు, ఇవ్వాలని ఆనాడే ప్రభుత్వాలపై ఉద్యమలు చేపట్టారని అన్నారు. పత్తికొండ మండలంలోని ఫారెస్ట్ భూములను గిరిజనలు పంచి అక్కడే గుడారాలను ఏర్పాటు చేసి జీవన విధానం కొనసాగిస్తున్నారని అన్నారు. దాదాపు 30 గిరిజన తండాలు ఏర్పడి గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి స్థాయిలో ఉన్నారని అన్నారు. పేద ప్రజలు బతుకులు మారాలంటే కమ్యూనిస్టులు వెంట నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దస్తగిరి, గోపాలు, ఎం.రవిచంద్ర, సిద్దయ్య గౌడ్, సురేంద్ర, గంగన్న, ముస్లిం మైనార్టీ నాయకుడు ఇబ్రహీం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజా సాహెబ్, సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి, యువ స్పందన సొసైటీ అధ్యక్షులు లక్ష్మన్న , తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు టు బళ్లారి 4 వరుసల రోడ్డు వేయాలి

ప్రజాశక్తి-కోడుమూరు రూరల్

సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాజు అధ్యక్షతన కర్నూలు నుండి బళ్లారి వరకు నాలుగు వరుసల రహదారివేయాలని సిపిఎం శ్రేణులు పాత బస్టాండులో రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం నాయకులు గఫూర్‌మియ మాట్లాడుతూ నిన్ననే కేంద్రమంత్రి నితిన్ గట్కరి ఆంధ్రప్రదేశ్‌లో రహదారులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. చాలా రహదారులు అందులో చేర్చారు కానీ కర్నూలు నుండి బళ్లారికి వెళ్లే రహదారి ట్రాఫిక్ చాలా పెరిగింది. ఇక్కడినుండి బళ్లారి, హోస్పేట్, గోవా, రాయచూరు లాంటి ప్రాంతాలకు నిత్యం వాహనాలు తిరుగుతూ ఉంటాయి. కర్ణాటకలో జిందాల్ ఫ్యాక్టరీ వచ్చినప్పుడు నుండి భారీ వాహనాలు తిరగడం చాలా ఎక్కువయ్యాయి. ట్రాఫిక్ రద్దీ చాలా పెరిగి ఎక్కడ చేసినా రోడ్డు ప్రమాదాలు చాలా భయంకరంగా జరుగుతున్నాయన్నారు. సిపిఎంగా చాలా కాలం నుండి నాలుగు వరుసల రహదారి వేయాలని ఆందోళన చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచించి కర్నూలు నుండి బళ్లారికి నాలుగు వరుసల రహదారివేసి కోడుమూరులో బైపాస్‌రోడ్డు ఏర్పాటు చేయాలని అన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని రహదారిని పెద్దగా చేస్తే ప్రయాణికులు సురక్షితంగా వాళ్ళ గమ్యస్థానాలు చేరుతారు ప్రస్తుతం కేంద్రం రహదారుల కొరకు పెద్ద ఎత్తున నిధులు కూడా కేటాయించింది అందులో కర్నూల్ రోడ్డును దృష్టిలో ఉంచుకొని రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరన్న, బుడ్డప్ప కరీంబాషా, నాగరాజు, జిపి వీరన్న, శ్రీరాములు, అర్జున్, తాయప్ప, మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

18, 19న 'హలో బీసీ - ఛలో ఢిల్లీ

-జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్

ప్రజాశక్తి కర్నూలు ప్రతినిధి : ఈనెల 18,19 న ఢిల్లీ మహానగరంలో జరిగే "హలో బీసీ . చలో ఢిల్లీ" మహాదర్నాను విజయవంతం చేయాలని జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, డిసిఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావుయాదవ్ కోరారు. సోమవారం కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్ లోని ప్రజా వైద్యశాలలోని మినీ హాల్లో ఐక్య సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... చట్టసభలలో బీసిలకు 50 శాతం రిజర్వేషన్లు కోసం చట్టం చేయాలన్నారు. ప్రజాస్వామ్యం అంటే దేశంలో అన్ని కులాలకు, వర్గాలకు జనాభా దామాషా ప్రకారం విద్య ఉద్యోగ, ఆర్థిక, రాజకీయరంగాలలో సమానవమైన అవకాశాలు కల్పించాలన్నారు. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుందన్నారు. నేడు పార్లమెంటులో 544 మంది లోకసభ సభ్యులలో 280 మంది బిసిలు ఉండాలని, కాని కేవలం 110 మంది మాత్రమే ఎంపిలున్నారన్నారు. 10 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి కూడా లేదని తెలిపారు. పార్లమెంటు, అసెంబ్లీలు నిర్మించేది, వారి కుర్చీలు, మైకులు చేసింది బీసీలేనని అన్నారు. నేటివరకు రాష్ట్రంలో 126 బీసీ కులాలు ఉంటే 106 కులాలు అసెంబ్లీలోకి వెళ్ళలేదని అన్నారు. దేశంలో 2300 బిసి కులాలు ఉంటే 1200 బీసీ కులాలవారు పార్లమెంటులో అడుగుపెట్టలేదన్నారు. అడుగడుగునా బీసీలకు వ్యతిరేకమైన చట్టాలు తయారుచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలో అగ్రకుల పార్లమెంటు సభ్యులు ఉండటం వలన, చట్టాలు అవమలు కావడం లేదని విమర్శించారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లులలో రిజర్వేషన్లు కల్పించాలని, రూ. 50 వేల కోట్లతో బి.సి.లకు ప్రత్యేక సబ్ ప్లాన్ ఏర్పాటుచేయాలన్నారు. బీసీ సంఘం నాయకులు శ్రీనివాసులు, బీసీ విద్యార్థి యువజన సంఘం నాయకులు వెంకటేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే గౌరు చరితకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి భరత్

ఘనంగా గౌరు చరిత జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పాణ్యం ఎమ్మెల్యే మహిళా, శిశు సంక్షేమ వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ చైర్ పర్సన్ గౌరు చరిత రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు కార్యకర్తల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్, నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తజయ సూర్య ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు తరలి వచ్చి కేక్‌లు కట్ చేసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బుక్కులు, పెన్నులు ఇచ్చి భారీ గజమాలలతో ఘనంగా గౌరు దంపతులను, యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ నిరాడంబరంగా పలు చోట్ల నా పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమలు, అన్నదానం కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంకరమైన విషయం అని తెలిపారు. నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నాకృత్షతలు తెలిపారు. పలువురు అభిమానులు గౌరుచరితరెడ్డి చిత్రపటాలను బహుమతిగా ఇచ్చివారి అభిమానాన్ని తెలిపారు. జన్మదిన వేడుకల్లో పోలీసు అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు నాయకులు కార్యకర్తలు పాణ్యం నియోజకవర్గం ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

నిషేధిత భూ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆదోని మండలం చిన్న గోనహాళ్ గ్రామానికి చెందిన ఎల్. విశ్వనాథరెడ్డి కి సంతేకుడ్లూరు గ్రామ పరిధిలోని 435-ఎ సర్వే నంబర్ లో 1.66 ఎకరాల భూమి ఉంది. తన అవసరాల కోసం 2015 లో తన భూమిని వేరే వారికి విక్రయించారు. భూమిని కొన్నవారు 2018 లో లోన్ కోసం బ్యాంక్‌కు వెళ్లగా, ఈ భూమి నిషేధిత జాబితాలో ఉందని తెలపడంతో భూమి కొన్న వారు విశ్వనాథ్ రెడ్డితో గొడవకు దిగారు. భూమి కొన్న వారికి విశ్వనాథ రెడ్డి డబ్బులు తిరిగి చెల్లించారు. 435-ఎసర్వే నంబర్ లో విశ్వనాథరెడ్డి భూమి 1.66 ఎకరాలతో పాటు 0.81 ఎకరాల వాగు పోరంబోకు భూమి కలిసి ఉండడంతో రెండూ కలిపి, మొత్తం 2.47 ఎకరాలను 2016 సంవత్సరంలో 22 ఏ కింద నోటిఫై చేశారు.. వెంటనే ఆ భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆ భూమిని డీ నోటిఫై చేసి తొలగించారు.

ఆలూరులో నిరసన చేపడుతున్న నాయకులు

విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి-ఆలూరు

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆలూరు అంబేద్కర్ సర్కిల్‌లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన చేపట్టారు. డివైఎఫ్ఐ ప్రాంతీయ అధ్యక్షులు గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, డివైఎఫ్ఐ ప్రాంతీయ కార్యదర్శి మైనా మాట్లాడారు. పాఠశాలలోకి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా ఎవరినీ అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా ఉన్నాయన్నారు. ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యా కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులు మూలంగా విద్యార్థులు స్వేచ్ఛను కోల్పోతారని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లిన వారికి ఈ ఉత్తర్వుల ద్వారా అనుమతులు ఉండవని, దీని ద్వారా విద్యార్థుల సమస్యలు బయటకి రావని చెప్పారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి, పాఠశాలల్లో ప్రజాస్వామిక వాతావరణం ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బసవరాజు, మండల నాయకులు శ్రీరామ్, రవి, మహేష్, విజయ్, ఉపేంద్ర, డివైఎఫ్ఐ నాయకులు రాజు, పవన్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలో సోమప్ప సర్కిల్‌లో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు రాము అధ్యక్షతన నిరసన నిర్వహించి, ఉత్తర్వుల కాపీలను దహనం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు రాము, నాయకులు యశ్వంత్, వినోద్, వెంకీ, అభిరామ్ పాల్గొన్నారు.

రెండో రోజూ ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆక్రమణలను కూల్చేస్తున్న సిబ్బంది

ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో ఆదోని, సిరుగుప్ప ప్రధాన రహదారిలో ఎల్ఎల్‌సి డిపి-65 కాలువ (ఫీల్డ్ ఛానెల్) గట్టును ఆక్రమించి 10-15 తాత్కాలిక షెడ్లు, శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. అధికారులు స్పందించి నోటీసులు జారీ చేసినప్పటికీ కబ్జాలు తొలగించకపోవడంతో జెసి బి.నవ్య ఆదేశాల మేరకు టిబిపి ఎల్ఎల్‌సి ఈఈ సూచనల మేరకు సోమవారం రెండో రోజు తొలగించారు. ఎల్ఎల్‌సి డీఈఈ షఫీ, ఏఈఈ ఈశ్వర్, రెవెన్యూ అధికారి బసవరాజ్, ఇస్వీ పోలీసు స్టేషన్ సిబ్బంది పెద్దహరివాహణం గ్రామంలో అక్రమ నిర్మాణాలను ఎక్స్‌కవేటర్ల ద్వారా తొలగించారు.

హైడ్రా అధికారులంటూ పేరు పెట్టిన గ్రామస్తులు

ఆక్రమణదారులకు ఎన్నిసార్లు నోటీసు ఇచ్చినా స్పందించలేదు. ఉన్నతాధికారి ఆదేశాల మేరకు డీఈఈ షఫీ, ఏఈఈ ఈశ్వర్ అక్రమాలు తొలగించే పనులు చేపట్టారు. అక్రమాలు చేసిన హోటల్, కాంప్లెక్స్‌లు, ఇళ్లను ఎక్స్‌కవేటర్లతో కూల్చడంతో డీఈఈ షఫీ, ఏఈఈ ఈశ్వర్‌ను హైడ్రా అధికారులంటూ పేరు పెట్టి గ్రామస్తులు మెచ్చుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆక్రమణ చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నా తొలగించకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలగించడంతో గ్రామ బస్టాండ్‌కు వెడల్పు అయిందని గ్రామస్తులు కొనియాడారు. పోలీసు స్టేషన్ సిబ్బంది లక్ష్మీ నాయక్, పాలక్షి, మండల సర్వేయర్ ఈశ్వర్ పాల్గొన్నారు.

'అన్నక్యాంటీన్'కు భూమి పూజ

ప్రజాశక్తి - మంత్రాలయం

భూమి పూజ చేస్తున్న రాఘవేంద్రరెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన రూ.60 లక్షలతో అన్నక్యాంటీన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. సోమవారం కోసిగిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆవరణలో టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్రారెడ్డి, యువ నాయకులు రాకేష్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదల కోసం అన్న క్యాంటీన్లు, సంక్షేమ పథకాలు చేపడుతున్నట్లు తెలిపారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను గత వైసిపి ప్రభుత్వం ధ్వంసం చేసి పేదల కడుపు కొట్టిందని, కూటమి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్‌కు సంబంధించిన తొలి ఫైల్‌పై సంతకం చేశారని చెప్పారు.

నేటి ధర్నాను జయప్రదం చేయాలి

- ప్రజాసంఘాల ఐక్యవేదిక

ప్రజాశక్తి - ఆదోని

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మంగళవారం విద్యుత్ డిఇ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. సోమవారం ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు వీరేష్, లక్ష్మన్న, లింగన్న, మల్లికార్జున, గోపాల్, రాజు, సుదర్శన్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. ప్రజలపై భారాలను మోపుతున్న స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మున్సిపల్ గ్రౌండ్ నుంచి ప్రదర్శన నిర్వహిస్తూ ఆదోని విద్యుత్ డిఇ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. **ఆలూరు** పట్టణంలో కరపత్రాలు పంచుతూ స్మార్ట్ మీటర్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్నలు మాట్లాడుతూ... మంగళవారం మండల విద్యుత్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పాల్గొనాలని కోరారు. సిఐటియు నాయకులు కృష్ణ, పరమేష్ గౌడ్, రంగస్వామి పాల్గొన్నారు. **మంత్రాలయం** రాఘవేంద్ర సర్కిల్‌లో 'అదానీ స్మార్ట్ మీటర్లు మాకొద్దు' అంటూ కార్మికులకు, వ్యవసాయ కూలీలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి హెచ్.జయరాజు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల అమలుకు వ్యతిరేకంగా మంగళవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద ధర్నా ఉంటుందని, కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు బి.అనిల్, ఎస్.వీరేష్, రాజు పాల్గొన్నారు.

ఆదోనిలో అభివాదం తెలుపుతున్న నాయకులు

ఆలూరులో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

జనసంద్రమైన ఉరుకుంద

- నరసింహ నామస్మరణతో మార్మోగిన పుణ్యక్షేత్రం..!

ప్రజాశక్తి - మంత్రాలయం

శ్రీలక్ష్మీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రం జనసంద్రమైంది. శ్రావణమాసోత్సవాల్లో భాగంగా రెండో సోమవారం ఈరన్న నామస్మరణతో క్షేత్రం మార్మోగింది. పుణ్యక్షేత్రానికి నలువైపులా వాహనాలతో సుమారు రెండు కిలోమీటర్ల వరకు భక్తులు వ్యాపించారు. ఆదివారం నుంచి ఉరుకుంద క్షేత్రానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. స్వామివారి దర్శనం కోసం దేవాలయ అధికారులు రాత్రి నుంచే అవకాశం కల్పించారు. రెండు లక్షలకు పైగానే భక్తులు తరలి రావడంతో దేవాలయ పరిసరాలు కిటకిటలాడాయి. తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. పుణ్యక్షేత్రానికి సమీపంలోని తుంగభద్ర దిగువ కాలువలో పుణ్యస్నానాలు ఆచరించి తడి గుడ్డలతోనే స్వామివారికి ఇష్టమైన నైవేద్యాన్ని వండి పూజలు చేశారు. మరి కొంతమంది తలనీలాలు సమర్పించారు.

స్వామి దర్శనం సౌకర్యాలు భేష్

స్వామి దర్శనం కోసం భక్తులు గతంలో ఎన్నో ఇబ్బందులు పడేవారు. ఈ ఏడాది భక్తులు ఇబ్బందులు పడరాదని డిప్యూటీ కమిషనర్ విజయరాజు ఫుట్ బ్రిడ్జి ఏర్పాటు చేయడంతో భక్తులు సునాయాసంగా దర్శనం చేసుకుంటున్నారు. అలాగే నవగ్రహాలు, లక్ష్మి అమ్మవారు, గణపతి విగ్రహాలు ప్రతిష్టాపన చేయడంతో ఈ దర్శనాలు చేసుకుని భక్తులు పులకించి పోతున్నారు. స్వామి దర్శనం సౌకర్యాలు భేష్‌గా ఉన్నాయని ప్రతి భక్తుని నోట గర్వంగా చెప్పుకుంటున్నారు. అలాగే పుణ్యక్షేత్ర పరిసరాల్లో విశాలంగా ఉండడంతో భక్తులు అక్కడే కొలువుదీరి భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకున్నారు.

కిటకిటలాడుతున్న ఆలయం

కౌంటర్ల వద్ద రద్దీగా

పుణ్యక్షేత్రంలోని తలనీలాల టికెట్ల కౌంటర్లు, దర్శనం టికెట్ల కౌంటర్లు, అన్నదాన సత్రం వద్ద, స్వామి దర్శనం క్యూలైన్లలో తుంగభద్ర స్నానపు ఘాట్ల వద్ద ఆదివారం నుంచి సోమవారం వరకు రద్దీగా కొనసాగాయి. శ్రావణమాసోత్సవాల్లో దర్శనం కోసం వచ్చిన ప్రతి భక్తునికీ ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా డిప్యూటీ కమిషనర్ విజయరాజు, పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేష్, ఆలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఆదోని, ఎమ్మిగనూరు, బళ్లారి, రాయచూర్, సిరుగుప్ప తదితర ప్రాంతాల నుంచి భక్తుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

సామాన్య భక్తులకు సేవలందాలి

- డిప్యూటీ కమిషనర్ విజయరాజు

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీలక్ష్మీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో సామాన్య భక్తులకు కూడా సేవలు అందించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ విజయరాజు కోరారు. సోమవారం దేవదాయ శాఖ ఎస్ఇ సతీష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజినీర్ రవి కుమార్ రెడ్డి, ఎఎస్.సుబ్రహ్మణ్యంతో పుణ్యక్షేత్రం పరిసరాల్లో స్థల పరిశీలన చేశారు. ఈ పుణ్యక్షేత్రానికి రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరుగుతోందని, వాటికి అనుగుణంగా (రాబోయే 20 ఏళ్లకు) ఉపయోగపడేలా పనులు చేపట్టాలని సూచనలు చేశారు. పుణ్యక్షేత్రానికి సమీపంలో ఉన్న కొండ, కింద 9 ఎకరాల భూమిలో జి ప్లస్‌తో కూడిన వసతి గృహాలు, సామాన్య భక్తులకు అందుబాటులో ఉండే డార్మెటరీ హాల్, 30 గదుల సముదాయం పక్కన, జి ప్లస్‌తో కూడిన వసతి గృహాలు, నిత్యాన్నదాన సత్రం వెనక భాగంలో రూ.2.30 కోట్లతో జి ప్లస్‌తో కూడిన అన్నదాన సత్రం నిర్మాణానికి పరిశీలించారు. మహిళల కోసం 24 మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని చర్చించారు. రాబోయే శ్రావణ మాసోత్సవాలకు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. పర్యవేక్షకులు వెంకటేష్ పాల్గొన్నారు.

చర్చలు జరుపుతున్న అధికారులు, సిబ్బంది

శీఘ్ర దర్శనానికి ప్రయోగాత్మక ఏర్పాట్లు

- శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు శీఘ్ర దర్శనం కోసం ప్రయోగాత్మకంగా ఏర్పాట్లు చేసినట్లు శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక శ్రీమఠం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామివారి దర్శనార్థమై వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండంతో కొన్ని ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఈనెల 8 నుంచి 14 వరకు శ్రీమఠంలో రాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్సవాలు నిర్వహిస్తున్నటుల చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని భావించి కొన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనం కోసం శ్రీగురు సార్వభౌమ సంస్కృత విద్యాపీఠం ఎదురుగా ఉన్న రోడ్డులో కేవలం ఒక వ్యక్తి వెళ్లే విధంగా ప్రధాన ఆర్చి వరకు బారికేడ్లతో క్యూలైన్ ఏర్పాటు, అక్కడ నుంచి మళ్లీ మధ్య మార్గ కారిడారులో ముగ్గురు వెళ్లే విధంగా క్యూలైన్ ఏర్పాటు చేశామని చెప్పారు. వారు గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొన్న అనంతరం శ్రీమఠం ప్రధాన ముఖద్వారం ఎడమ వైపు ఉన్న ద్వారం ద్వారా లోపలికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుంటారని తెలిపారు. రద్దీ పెరిగితే పైన వేచి ఉండేందుకు కంపార్ట్‌మెంట్ల ఏర్పాట్లు, అక్కడి నుంచి కిందికి దిగి దర్శించుకొనే అవకాశం కల్పించామని చెప్పారు. మరీ భక్తుల సంఖ్య పెరిగితే వ్యాస మందిరం పక్కన నుంచి మ్యూజియం వెనుక భక్తులకు షెడ్లు ఏర్పాటు చేసి విశ్రాంతి అనంతరం క్యూలైన్ వెళ్లే సదుపాయం కల్పించామన్నారు. వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లల తల్లులకు ముఖ ద్వారం కుడి వైపు ఉన్న ద్వారం గుండా లోపలకు ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. విఐపిలకు, స్థానికులకు ప్రధాన ముఖద్వారం ద్వారా లోపలికి వెళ్లి స్వామి వారిని దర్శించుకునే సదుపాయం కల్పించామని తెలిపారు. భక్తులకు భోజనం, వసతి, తుంగభద్ర నదీతీరంలో షవర్లతో స్నానాల ఏర్పాటు, ఉచిత వైద్య శిబిరాలు, పోలీసు భద్రత, పార్కింగ్ సౌకర్యాలు, పారిశుధ్యం, విద్యుత్ సదుపాయం వంటివి కల్పించామని చెప్పారు. పీఠాధిపతుల పూర్వాశ్రమ కుమారులు రాజా ఎస్.అప్రమేయచార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభంతో పాటు శంకుస్థాపనలకు శ్రీకారం చుడుతున్నట్లు శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన తిరుమల రెడ్డి దాతృత్వంతో రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి స్వర్ణ, నవరత్న, కవచం బృందావనం ముందున్న స్తంభాలకు స్వర్ణ కవచాలతో అలంకరించి ప్రారంభిస్తామని తెలిపారు. ప్రాకారంలోని శిలా మండపం పైభాగంలో స్వర్ణ పూత కవచాలతో అలంకరణతో ప్రారంభం, కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపికి చెందిన ప్రకాష్ శెట్టి దాతృత్వంతో నిర్మించిన పుష్కరిణిని, శ్రీమఠం నిధులతో నిర్మించిన కవీంద్ర తీర్థుల డార్మెటరీ, బ్యాంక్ బరోడాపై నిర్మించిన వాగేశ తీర్థుల డార్మెటరీ హాలులు ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే రతన్ టాటా గ్రూప్ దాతృత్వంతో రూ.15 కోట్లతో అండర్ డ్రెయినేజీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. శ్రీసుయతీంద్ర తీర్థుల 200 గదుల సముదాయంపై మరో 200 గదుల సముదాయ నిర్మాణానికి భూమి పూజ ఉంటుందని చెప్పారు. రాఘవేంద్ర సర్కిల్‌లో 6 అంతస్తుల భవన నిర్మాణానికి పనులు మొదలు పెడుతున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న పీఠాధిపతులు

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE::ADONI
I.P.NO: 39 /2024

BETWEEN:
P.Lal khan. ...Petitioner
V/s
1.Kuntanal Shivanna & 5others. ...Respondents

GENERAL NOTICE

Where as the above petitioner has filed an appeal/petition U/S 10 of provincial Insolvency Act to declar petitioner as Insolvent. Hence anybody has got any wants, any objection with regard to above petition. The said suit is posted to 14/08/2025 for your appearance and answer the said petition wants any objection. You will have to appear before the above said court at 10.30 am or through a pleader and answer the same. If you failed in appearance the matter may be decided as Ex-parte.

Advocate for the petitioner
P.Dawood Basha,
Advocate, Adoni.
Cell No:8618077329.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో (P&E)
ఐ.ఎ. నెం. 638 / 2023 ఓ.యస్.నెం. 305/2019

వి.నాగలత. ...వాది
-వర్సెస్-
ఎస్ వి. వెంకటేశ్వర్లు @ సోమయవేంకట వేంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య, వ్యాపారం, ప్లాట్ నెం. 16, ద్వారకా నగర్, కర్నూలు. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నంబరు దావాలో అర్జీదారు /వాది, రెస్పాండెంట్ /ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 85,967,00/-,అసలు మరియు వడ్డి,కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. సదరు దావా డిస్ మిస్డ్ ఫర్ డిఫాల్ట్ అయ్యి ఉన్నందున, దావాను రిస్టోర్ చేయమని కోరుతూ వాది అర్జీ ఐ.ఎ. నెం. 638 / 2023 దాఖలు చేసి ఉన్నాడు. ఇందులో రెస్పాండెంట్ /ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్నయెడల 5-8-2025 తేది పగలు 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింప బడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 5-8-2025

వి.నాగలక్ష్మీదేవి,
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

అమరుల ఆశయ సాధనకు కృషి

- ఘనంగా ఈశ్వర్‌రెడ్డి, షడ్రక్ వర్ధంతి

ప్రజాశక్తి - ఆదోని

సిపిఎం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన అమరుల ఆశయ సాధనకు కృషి చేస్తామని సిపిఎం సీనియర్ నాయకులు రామాంజనేయులు, ఈరన్న తెలిపారు. సోమవారం ఆదోని సుందరయ్య భవన్‌లో మాజీ ఎమ్మెల్యే ఈశ్వర రెడ్డి, షడ్రక్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈశ్వర్ రెడ్డి ఎదుగుదలను ఓర్వలేని దుండగులు హత్య చేశారన్నారు. కార్మికునిగా, నాయకునిగా ఈశ్వర్‌రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. వారి సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, మండల కార్యదర్శి లింగన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, వెంకటేష్, రామాంజనేయులు, దేవేంద్ర ఉన్నారు. **గోనెగండ్ల** బస్టాండ్ ఆవరణలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల యూనియన్, ఆటో యూని యన్, డప్పు కళాకారుల సంఘం నాయకులతో కలిసి షడ్రక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, ఎపిడికెఎస్ జిల్లా కార్యదర్శి కరుణాకర్, పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు బతుకన్న మాట్లాడారు. దళిత సామాజిక తరగతుల్లో పేదరికం కుటుంబం వచ్చిన షడ్రక్ ఐటిఐ పూర్తయిన తర్వాత కర్నూలు పేపర్ మిల్లులో ఉద్యోగంలో చేరి, పేపర్ మిల్లు యాజమాన్యం దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులతో సంఘం పెట్టి, సమరశీల ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. నేటికీ దోపిడీకి గురవుతున్న, అణిచివేయబడుతున్న తరగతులను షడ్రక్ స్ఫూర్తితో ఒక్కటి చేసి, సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించేందుకు ఉద్యమిద్దామని కోరారు. పంచాయతీ, గ్రీన్ అంబాసిడర్స్ యూనియన్ నాయకులు బతకన్న, మునెప్ప, డప్పు కళాకారుల సంఘం నాయకులు మారేష్, ఆటో యూనియన్ నాయకులు ఈరన్న గౌడ్, ఆది, రంగస్వామి పాల్గొన్నారు. **ఆదోని :** ఎమ్మిగనూరులోని సుందరయ్య భవన్‌లో షడ్రక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సిపిఎం పట్టణ నాయకులు గోవిందు, రాముడు, లక్ష్మీ నరసయ్య, అబ్దుల్లా, కాలప్ప, రమేష్, నాయకులు దావీద్, రవికుమార్, బాష, భీమన్న పాల్గొన్నారు. **దేవనకొండ** సిఐటియు కార్యాలయం ముందు డివైఎఫ్ఐ మండల నాయకులు పెదరాయుడు అధ్యక్షతన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి, సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి టి.షడ్రక్ వర్ధంతి నిర్వహించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్, ప్రజా సంఘాల నాయకులు బలరాముడు, రంగన్న, మహేష్, రాము, రాముడు, రంగస్వామి పాల్గొన్నారు. **మంత్రాలయం :** కోసిగిలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సిపిఎం నాయకులు రాముడు, వీరేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి రామకోటి, హనుమంతు, కెవిపిఎస్ నాయకులు ప్రకాష్, పెద్ద హనుమంతు, ఫిలిప్, ఏసు, విశాఖ పాల్గొన్నారు.

కోసిగి...

ఆదోనిలో నివాళులర్పిస్తున్న నాయకులు

గోనెగండ్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఎమ్మిగనూరులో

అనుమతి లేని మందు అమ్మితే చర్యలు : ఎడిఎ

ప్రజాశక్తి - దేవనకొండ

అనుమతి లేని బయో మందు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్తికొండ ఎడిఎ మోహన్ విజయ్ కుమార్, ఎఒ ఉషారాణి హెచ్చరించారు. సోమవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మందులు, ఎరువులు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాల పరిమితి తీరిన మందులు అమ్మకూడదన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రం సిబ్బందితో వారు మాట్లాడారు. పంట నమోదు వేగవంతం చేయవాలని సూచించారు. ఈనెల 14 వరకు పంటల ఇన్స్యూరెన్స్ కట్టుకోవడానికి అవకాశం ఉందని, రైతులు మీ సేవ కేంద్రం ద్వారా కట్టుకోవాలని కోరారు. ఎఇఒలు రంగన్న, అబ్దుల్ సలాం, మల్లికార్జున పాల్గొన్నారు.

'స్పందన'కు అధికారులు డుమ్మా

ప్రజాశక్తి - హోళగుంద

ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు శ్రీకారం చుట్టింది. అధికారుల తీరు సమస్యలు పరిష్కరించకపోగా, హాజరుపైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు 16 శాఖలకు చెందిన అధికారులు పాల్గొనాల్సి ఉంది. డిప్యూటీ ఎంపిడిఒ చక్రవర్తి, మరో ఇద్దరు అధికారులు మినహా మరెవరూ హాజరు కాకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులందరూ ఒకే దగ్గర కూర్చొని సమస్యలు వింటారని.. సమస్యలు చెప్పుకొనేందుకు వచ్చిన ప్రజలు ఎదురుచూడాల్సిన పరుస్థితి నెలకొంది. వారం రోజులకోసారి అన్ని శాఖలకు చెందిన అధికారులు ఒక్కచోట ఉంటే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు శ్రీకారం చుడితే అధికారులు మాత్రం హాజరుకాకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంపై డిప్యూటీ ఎంపిడిఒ చక్రవర్తిని వివరణ కోరగా... కొందరు వచ్చి సంతకాలు చేసి వెళ్లినట్లు తెలిపారు.

చంద్రబాబు ఆశయమే స్ఫూర్తి

- టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం ప్రగతి బాటలో పయనిస్తుందని, నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన జన్మభూమి కార్యక్రమం స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని సుల్తానాపురం గ్రామంలో స్వచ్ఛత సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ చావిడి, పాఠశాల ఆవరణం, ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో పేరుకుపోయిన మురుగును తొలగించి కాలువలను శుభ్రం చేసినట్లు చెప్పారు. గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సైన్యం ఆధ్వర్యంలో మురుగు, చెత్తాచెదారాన్ని ట్రాక్టర్‌లో ఊరు బయటికి తరలించినట్లు తెలిపారు. వెనుకబడిన సుల్తానాపురం గ్రామంలో సమస్యలు తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా గ్రామస్తుల సహకారంతో అభివృద్ధికి సహకారమందిస్తూ గ్రామాన్ని దత్తత తీసుకుంటామని తెలిపారు. ఆదోని నుంచి గ్రామంలోకి ప్రవేశించే చోట పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని తెలుసుకున్నామన్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా అక్కడ నీరు నిలిచి రాకపోకలకు అసౌకర్యంగా ఉంటుందని, అక్కడా శుభ్రత పనులు చేపట్టామని తెలిపారు. గ్రామంలో మరుగుదొడ్లు, తాగునీటి సమస్య ఉందని స్థానికులు తన దృష్టికి తెచ్చారన్నారు. గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సైన్యం టీం, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మురళీ, కపటి మాజీ సర్పంచి మాధవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్, మండిగిరి బాబురావు, అలసంద గుత్త రాజశేఖర్, మహదేవ్, రాఘవరెడ్డి, భరత్, వీరేష్, నాగరాజ్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, దేవేంద్ర, కుప్పగల్ హనుమంతు, ఆంజనేయులు, రామాంజనేయులు, శ్రీరాములు, అబ్దుల్, విజయ్, చిట్టి, వెంకట్, నారాయణ, పురుషోత్తం, బ్రహ్మయ్య, తిక్కస్వామి, గనేకల్ బంగారు బాబు, సవారయ్య, ఎల్లప్ప,మల్లయ్య, చిన్న లక్ష్మయ్య, తిమ్మప్ప, సుల్తానాపురం సుధాకర్, బాష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుడిసె ఆది కృష్ణమ్మ (ఫైల్)

IN THE COURT OF THE VII ADDL DT. JUDGE: KURNOOL
I.A.NO.169/2024 O.S.NO.12/2024

M. Rangaiah (died) his L.Rs
@ 1 to 4
M. Pedda Basanna died his L.Rs
5 to 7. ...Plaintiffs/ Petitionors
-V.S-
M.Veeranna died his L.Rs.
...Defendants/Respondent

C.P.C. O-39 R-1 and 2 ప్రకారం R6 మరియు R9 (D.6 and D.9)

R6) ఎం.లక్ష్మీదేవి భర్త ఎం వెంకటేశ్వర్లు తండ్రి ఎం.వీరన్న, బూడిదపాడు గ్రామం, గూడూరు మండలం, కర్నూలు జిల్లా.
R9) ఎం.రాములమ్మ తండ్రి లేట్ ఎం.వీరన్న కొత్తపల్లి గ్రామం & మండలం నంద్యాల జిల్లా.

పై నెంబర్ దావాలో వాదులు దావా షెడ్యూలు ఆస్తిలో భాగ పరిష్కారం చేయమని మరియు దావా షెడ్యూలు దాఖలలో జరిగిన దస్తావేజులను రద్దుచేసి Consetuential Injenction ఇప్పించమని దావా దాఖలు చేస్తూ దావా షెడ్యూలు ఆస్తిలో ప్రతివాదులు గాని, ప్రతివాదుల మనుషులు గాని ప్రవేశించకుండా దావా తీర్మానము అయ్యేంతవరకు Temporvery Injenction ఇప్పించమని కోరుతూ పై అర్జీ దాఖలు చేసినారు. ఇందులో ఆర్.6, ఆర్.9 అయినా మీకు అక్షేపణలు ఉన్న 13-08-2025 తేదీన పగలు 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపగలరు లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

ఎస్.చంద్రశేఖర్,
బి.నాగలక్ష్మి దేవి,
అర్జీదారుపరం అడ్వకేట్లు, కర్నూలు

IN THE COURT OF THE VII th ADDL DT. COURT: KURNOOL
O.S.NO.12/2024

1) M.Rangaiah (died) his L.Rs @ M.Maddamma
2) G.M.Veeranna
3) M.Basamma
4) M.Krishnaveni
M.Pedda Basanna died his LRs
5) M.Basamma
6) M.Pedda Eramma
7) M.Chinna Eramma. ...Plaintiffs
-Vs-
M.Veeranna (died) his L.Rs @ M.Srinivasulu and others. ...Defendants

R6) ఎం.లక్ష్మీదేవి భర్త ఎం.వెంకటేశ్వర్లు తండ్రి లేట్ ఎం.వీరన్న, బూడిదపాడు గ్రామం, గూడూరు మండలం, కర్నూలు జిల్లా
R9) ఎం. రాములమ్మ భర్త లేట్. తండ్రి లేట్ ఎం.వీరన్న, కొత్తపల్లి గ్రామం & మండలం, నంద్యాల జిల్లా.

పై దావాలో వాదులు షెడ్యూలు దాఖల ఆస్తిలో 1/4 వ భాగం మరియు 1/7 వ భాగం ఎం. రంగయ్య ఆస్తిలో ఇప్పించమని, (2) 05-05-1972న తేదీన దస్తావేజు నెంబరు 361/72ను రద్దు చేయమని, (3) 03-11-2000 తేదీన జరిగిన దస్తావేజు నెంబర్ 995/2000ను రద్దు చేయమని, (4) 1-08-2018న తేదీన దస్తావేజు నెంబర్ 3306/2018 దస్తావేజును రద్దు చేయమని మరియు Consetuential Injenction షెడ్యూలు దావా ఆస్తిలో ప్రతివాదులు ప్రవేశించకుండా, మరియు దావా ఖర్చులు ఇప్పించవలసిందిగా దావా దాఖలు చేసినారు. ఇందుకు 6,9 ప్రతివాదులు అయిన మీకు ఆక్షేపణలు ఉన్న 13-08-2025న తేదీన పగలు 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును

షెడ్యూలు :-

Item 1 నుండి 8 :

Item No.1
(Survey Nos. 196 to an extent of Ac.2.99 cents & 200 to an extent of Ac.6.80 cents = Ac.9.79)
Land situated in Kurnool Division, Gudur Sub-Division, Budidapadu Village, Gudur Mandal, Kurnool District in Sy.No.196 to an extent of Ac.2.99 cents and in Sy.No.200 to an extent of Ac.6.80 cents, total extent of land is Ac.9.79 cents under a registered sale deed vide document No.361/1972 dated: 05-05-1971 with the following common boundaries:
East: Land of Laskar Sunanna
West: Lands of China Narashulu
North: Land of Akbar Basha
South: Land of Public Rastha.
1. Market Value Rs. 7,47,500/- for Survey Nos. 196 to an extent of Ac.2.99 cents
2. Market Value Rs. 17,00,000/- for Survey Nos.200 to an extent of Ac.6.80 cents

Item No.2
(Survey Nos. 179 to an extent of Ac.6.12 cents & 188 to an extent of Ac.3.87 cent = Ac 9.99 cents)
Land situated in Kurnool Division, Gudur Sub-Division, Budidapadu Village, Gudur Mandal, Kurnool District in Sy. No.179 to an extent of Ac.6.12 cents and in Sy.No.188 to an extent of Ac.3.87 cents, total extent of land is Ac.9.99 cents with the following common boundaries:
East: Land of Besana
West:Land of Pothuraju Naganna
North: Land of Jogu Karenna
South: Land of Kothi Venkatesu.
1. Market Value Rs. 15,30,000/- for Survey Nos. 179 to an extent of Ac.6.12 cents
2. Market Value Rs. 9,67,500/- for Survey Nos. 188 to an extent of Ac.3.87 cents

Item No.3
(Survey Nos. new 30/3 A (old Sy. No.166/3) to an extent of Ac.2.19 cents & new 30/3C (old 30/3)to an extent of Ac.2.32 cent = Ac 9.79)
Land situated in Kurnool Division, Gudur Sub-Division, Budidapadu Village, Gudur Mandal, Kurnool District in Sy.No.30/3 A to an extent of Ac.2.19 cents and in Sy.No.30/30 to an extent of Ac.2.32 cents, total extent of land is Ac.4.51 cents with the following common boundaries:
East: Land of M.Pedda Rangaiah
West: Land of B. Nagaraju
North: Land of K. Chinna Ramudu
South: Land of Ramachandrudu.
1. Market Value Rs.5,47,500/- for Survey Nos.30/3A to an extent of Ac.2.19 cents
2. Market Value Rs.5,80,000/- for Survey Nos. 30/3C to an extent of Ac.2.32 cents

Item No.4
(Survey No107 to an extent of Ac.0.90 cent)
Land situated in Kurnool Division, Gudur Sub-Division, Budidapadu Village, Gudur Mandal, Kurnool District in Sy.No.107 to an extent of Ac.0.90 cents, with the following boundaries:
East: Land of China Veeranna
West: Land of Godi Raju
North: Land of Godi Raju
South: Land of China Kareena
Market Value Rs.2,25,000/-

Item No.5
(Survey No. 206 to an extent of Ac.1.90 cents)
Land situated in Kurnool Division, Gudur Sub-Division, Budidapadu Village, Gudur Mandal, Kurnool District in Sy.No.206 to an extent of Ac. 1.90 cents, with the following boundaries:
East: Land of Mende Ananthamma
West: Rastha
North: Land of China Sanjeeva Reddy
South: Government Sachivalayam.
Market Value Rs.4,75,000/-

Item No.6 (Survey No. 166/1A to an extent of Ac.2.62 cents)
Land situated in Kurnool Division, Gudur Sub-Division, Budidapadu Village, Gudur Mandal, Kurnool District in Sy. No. 166/1A to an extent of Ac.2.62 cents, with the following boundaries:
East: Land of Yerra Jamanna
West:Land of Karnam Madhanna
North: Land of Pedda Sunkanna
South: Land of Bellam Pullamma
Market Value Rs.6,55,000/-

Item No.7: (Survey Nos.332 to an extent of Ac.3.20 cents & 333 to an extent of Ac.3.90 cent = Ac 7.10 cents)
Land situated in Kurnool Division, Gudur Sub-Division, Pusulur Village, Kallur Mandal, Kurnool District in Sy.No.332 to an extent of Ac.3.20 cents and in Sy.No.333 to an extent of Ac.3.90 cents, total extent of land is Ac.7.10 cents with the following common boundaries:
East:Land of Harijana Gorantla
West:Land of Kaki Pedda Naganna
North: Vanka
South:Land of Gori Sab
1. Market Value Rs.8,00000/- for Survey Nos.332 to an extent of Ac.3.20 cents
2. Market Value Rs. 9,75,000/- for Survey Nos.333 to art extent of Ac.3.90 cents

Item No.8: (Survey No.84 to an extent of Ac.1.15 cents is called as Kallam Doddi) Kallam Doddi situated in Kurnool Division, Gudur Sub-Division, Budidapadu Village, Gudur Mandal, Kurnool District in Sy.No.84 to an extent of Ac.1.15 cents with the following boundaries:
East: Land of Mende Hanumanthu
West:Land of Mende Hanumanthu
North: Rastha
South: Land of Vaddepalli Hanumanthu.
Market Value Rs.2,87,500/-

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

ఎస్.చంద్రశేఖర్,
బి.నాగలక్ష్మి దేవి,
వాదిపరం అడ్వకేట్లు, కర్నూలు.